# "దేవునితో సమానము"

## యోహాను 5:16-47, పరిశీలన

ఘనమైన గలిలయ పరిచర్య ఆరంభంలో, యేసు యెరూషలేమునకు పయనించాడు. అయితే, యెరూషలేములో ఉండగా, బేతెస్ద కోనేటి యొద్ద పడియున్న ఒకని ఆయన స్వస్థపరచాడు (యోహాను 5:2, 5, 8, 9ఎ). ఆ సంఘటనను గూర్చి తెలుపుతూ యోహాను "ఆ దినము విశ్రాంతి దినము" అని ప్రత్యేకించి చెప్పాడు (9బి వ.).[1]

### చేసిన దోషారోపణలు (16-18 వచనాలు)

స్వస్థపరచడంలో కలిగిన ఫలితాలు నేరుగా యూదా మతనాయకులతో సంఘర్షణకు దారితీశాయి. సబ్బాతును యేసు అతిక్రమించినట్టు మతసంబంధమైన నాయకులు ఆయనపై నేరం మోపారు.[2]

మన ప్రభువు ఇచ్చిన జవాబేమంటే – "నా తండ్రి యిదివరకు పనిచేయుచున్నాడు నేనును చేయుచున్నాను" అనేదే (17వ.). మరో విధంగా చెప్పాలంటే, "దేవుడు ఏడవ దినమున[3] విశ్రాంతి తీసికొన్న మాట వాస్తవమే. అంటే దాని అర్థం ఆయన మేలు చేయడం మానుకున్నాడని కాదు. సబ్బాతు దినాన కూడా ఆయన విశ్వాన్ని పడకుండ నిలుపుతునే ఉంటాడు.[4] సబ్బాతు దినాన కూడా ఆయన తన సూర్యుని ఉదయింప చేస్తాడు, వర్షాన్ని కురిపిస్తాడు."[5] దేవుడు ప్రజలకు సబ్బాతు దినాన కూడా మేలు చేస్తూనే ఉన్నందున, ప్రజలకు ఆ దినాన సహాయం చేయడం తనకు తగును అని ఆయన చెప్తున్నాడు.

క్రీస్తు మాటలు యూదామత నాయకులకు కోపం పుట్టించాయి. ఎందుకంటే, ఆయన వాదనలో దాగినదేదో వారు చూచారు. మొదటిగా, ఆయన "నా తండ్రి" అని అంటున్నాడు. మనుష్యులు సహజంగా "మన తండ్రి" అని అంటారు (మత్తయి 6:9; రోమా 1:7; 1 కొరింథీ. 1:3). అయితే యేసు, "నా తండ్రి" అని అంటున్నాడు (మత్తయి 7:21; 10:32; 11:27) – ప్రత్యేకమైన బాంధవ్యాన్ని గుప్తం చేశాడు. రెండవదిగా, దేవుడును తానును ఒకే పనిలో నిమగ్నమైనట్టు ఆయన అంటున్నాడు: "నా తండ్రి ... పని చేస్తున్నాడు." "నేనును చేయుచున్నాను" అని. ఇందునుబట్టి యూదుల భావంలో ఆయన – "విశ్రాంతి దినాచారము మీరుట మాత్రమేగాక, దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి, తన్ను దేవునితో సమానునిగా చేసికొనెను గనుక ... యూదులు ఆయనను చంపవలెనని మరి ఎక్కువగా ప్రయత్నము చేసిరి" (17, 18 వచనాలు).

సువార్త రచనలు చదివి కూడా, యేసు దేవుని కుమారుడని ఎన్నడూ చెప్పుకోలేదనీ తాను దేవుడనని ఎన్నడూ అనలేదనీ లిబరల్ థియోలాజియన్స్ అనడం పట్ల నేను ఆశ్చర్యపడుతున్నాను. క్రీస్తు దినాలలోని మతనాయకులు ఆయన మాటలలోని ప్రాముఖ్యాన్ని గ్రహించడానికి ఏ ఇబ్బందీ పడలేదు.

ఆయన "దేవునితో సమానుడనే" సంగతి సూచించడం ఆయన ఉద్దేశం కాకుండినట్టయితే, "ఓ, లేదు, మీరు నన్ను అపార్థం చేసికొన్నారు, నేను చెప్పింది అది కాదు" అని ఆయన వారికి తెలిపి ఉండేవాడే. వారు చేసిన ఆరోపణను ఆయన కాదన లేదు– సరిగదా, వారు నేరంగా ఆయనపై మోపిన దానిని అవకాశంగా తీసికొని, తండ్రితో తనకున్న బాంధవ్యాన్ని గూర్చి బహు గొప్ప చర్చను జరిగించాడు. యోహాను రచనలోని గొప్ప ప్రసంగాలలో ఇది ఒకటి. ఒక్కొక్క వచనాన్ని ప్రత్యేకించి చూడడం సాధ్యం కాదు. అయితే ప్రధానమైన భావాలను ప్రస్తావించుతుందా?

## సత్యమైన ప్రతిపాదనలు
## (19-30 వచనాలు)

### క్రీస్తు ప్రతిపాదన

తాము జరిగించేవాటియందు ఆయనయు ఆయన తండ్రియు కలిసి ఉన్నట్టు క్రీస్తు ప్రాథమిక ప్రతిపాదనను చేసాడు. "దేవునితో సమానునిగా చేసికొనెను" అనే ప్రయోగానికి ఆయన దేవునితో పోటిపడుతున్నాడని అర్థం కాదు. "తనంతట తాను ఏదియు చేయ నేరడు" అని ఆయన నొక్కి పలికాడు (19 వ.). మరియు, "నా అంతట నేనే ఏమియు చేయలేను" అని ఆయన తేటగా చెప్పాడు (30 వ.).

### ఉదాహరణలు

తానును తన తండ్రియు ఎలా ఏకమైయున్నారో – ఆయన కొన్ని ఉదాహరణల నిచ్చాడు. జీవాన్నియివ్వడం, మృతులను బ్రదికించడం, మానవాళికి తీర్పు తీర్చడం అనే మూడు చర్చనీయాంశాలు 21 నుండి 30 వచనాలవరకు ఒకదానిపై ఒకటి పడుతు న్నట్టు కన్పిస్తున్నాయి. జీవాన్ని ప్రసాదించడం, మృతులను లేపడం, తీర్పుతీర్చడం[6] అనేవి దేవుని అధికారిక కార్యాలని యూదులు తలంచారు – అయితే తానును దేవుడును ఈ కార్యాల్లో జతపనివారైయున్నట్టు క్రీస్తు ధైర్యముగా చెప్పుకున్నాడు.

(1) **జీవమును ప్రసాదించడంలో ఏకమై ఉన్నారు.** యేసు మొదట జీవాన్ని ప్రసాదించడం గురించి మాట్లాడాడు: "తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రదికించునో ఆలాగే కుమారుడును తన కిష్టము వచ్చిన వారిని బ్రదికించును" (21 వ.). చర్చలోని ఈ సందర్భంలో, ఆత్మసంబంధమైన జీవితాన్నివ్వడాన్ని ఈ మాటలు సూచింపవచ్చు. ప్రభువు యిలా అన్నాడు: "నా మాటలు విని నన్ను పంపినవానియందు[7] విశ్వాసముంచు వాడు నిత్యజీవము[8] గలవాడు, వాడు తీర్పులోనికి[9] రాక మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (24 వ.).

(2) **మృతులను లేపుటలో ఏకమైయున్నారు.** 21వ వచనంలో భౌతికంగా జీవితాన్ని వ్వడాన్ని కూడా చెప్పి ఉండవచ్చు. "మరియు మీరు అశ్చర్యపడునట్లు వీటికంటే గొప్పకార్యములను ఆయనకు అగుపరచును" అని యేసు యూదులతో అన్నాడు (20 వ.).

తన పరిచర్య కాలంలో[10] క్రీస్తు మృతులను బ్రదికించడాన్ని గూర్చి యిందులో ఆయన సూచించి ఉండవచ్చు ప్రత్యేకించి యెరూషలేములో గొప్ప సంచలనం కలిగించేలా లాజరును మృతులలో నుండి లేపడాన్ని గూర్చి యిది చెప్పియుండవచ్చు (యోహాను 11:1–48; 12:1, 9–11).

తన భూనివాసకాలంలో, ఏదో కొద్ది మందిని మృతులలో నుండి లేపడానికి మించి ఆయన శక్తి దాటింది. ఈ యుగసమాప్తిని ఎదురుచూచి, ఆయన యీలా పలికినట్టున్నాడు:

> దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దమువిని [మనుష్యకుమారుని శబ్దము; 27 వ.], మేలు చేసినవారు[11] జీవపునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు (28, 29 వచనాలు).

రెండవ రాకడలో మనుష్యులందరు లేపబడతారు అనేదానికి యిది సంగ్రహమైన ప్రతిపాదనయై ఉంది.

(3) **తీర్పులో ఏకమైయున్నారు.** తీర్పు దినానికి ముందు పునరుత్థానం జరుగుతుందని 28, 29 వచనాలంటున్నాయి. ఈ పనిలో కూడా, యేసు తన తండ్రితో ఏకమై ఉంటాడు. ఆయన యిలా అన్నాడు: "తండ్రి యెవనికి తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు"[12] (22, 23 వచనాలు). "తీర్పు తీర్చుటకు తండ్రి తనకు అధికారము అనుగ్రహించినట్టు" ఆయన నొక్కి చెప్పుతున్నాడు (27 వ.). "నా తీర్పు న్యాయమైనది" అని ఆయన తెలిపాడు (30 వ.).

జీవమిచ్చుటలో, మృతులను లేపుటలో, తీర్పు తీర్చుటలో యేసు తన తండ్రితో ఏకమైయున్నందున, ఆయన శ్రోతల ప్రత్యుత్తరం ఎలా ఉండాలి? "తండ్రిని ఘనపరచు నట్లుగా అందరు కుమారుని ఘనపరచవలెనని ... , కుమారుని ఘనపరచని వాడు ... తండ్రిని ఘనపరచడని" ఆయన తెలియజేశాడు (23 వ.).

క్రీస్తు ఎంత సాహసవంతమైన ప్రతిపాదనలను చేశాడో! తాను చెప్పింది సత్యమని నిరూపించాలి లేదా తన ప్రతిపాదనలను మరోదారిలోనికి మల్చుకోవాలి.[13]

## లోపములేని యోగ్యతా పత్రాలు

## (31-47 వచనాలు)

తాను, తాను చెప్పిన సంగతులు పరీక్షకు లోనవుతాయని యేసు గుర్తించాడు. తన పక్షంగా సాక్ష్యమివ్వడానికి[14] ఒకరిని మించిన మరొకరిని ప్రభువు పిలిచాడు.

సాక్షులను గూర్చిన ఆయన పరిచయపు ప్రతిపాదన వింతగా ఉంది: "నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనిన యెడల నా సాక్ష్యము సత్యము కాదు" (31 వ.). "అనువాదకులు" అనే పదాన్ని చేర్చారు. "నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనినను నా సాక్ష్యము సత్యము కాదు" అని క్రీస్తు అక్షరార్థంగా చెప్పుకున్నాడు. ప్రభువైన యేసు

తన్ను గూర్చి "తాను సాక్ష్యం" చెప్పుకొంటున్నాడు (19-30 వచనాలు). 31ని దాని సందర్భంలోనుండి ఎత్తి వేస్తే, క్రీస్తు సత్యం చెప్పడం లేదన్నట్టు వినిపించుతుంది.

యోహాను 5లోని క్రీస్తు ప్రభువారి డిఫెన్స్ 8వ అధ్యాయంలోని డిఫెన్స్‌తో పోల్చాలి. ఆ సందర్భంలో పరిసయ్యులు ఆయనతో, "నిన్ను గూర్చి నీవే సాక్ష్యము చెప్పుకొనుచున్నావు; నీ సాక్ష్యము సత్యము కాదని" అన్నారు (యోహాను 8:13). అందుకు ఆయన, ..."నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనినను నా సాక్ష్యము సత్యమే"యని బదులిచ్చాడు (14వ.). దానితో కూడ ఆయన యిలా అన్నాడు: "మరియు ఇద్దరు మనుష్యుల సాక్ష్యము సత్యమని మీ ధర్మశాస్త్రములో రాయబడియున్నది గదా. నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనువాడను; నన్ను పంపిన తండ్రియు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు" (17, 18 వచనాలు).

రెండు ప్రతిపాదనలను పోల్చి చూస్తే క్రీస్తు అబద్ధాన్ని చెప్పటంలేదని తేటపడుతుంది. పైగా, మోషే ధర్మశాస్త్రం ప్రకారం, ఒక్క మనిషి ఇచ్చిన సాక్ష్యం చాలదు. ఇద్దరు, ముగ్గరు సాక్షులు అవసరమైయుంటారు (సంఖ్యా. 35:30; ద్వితీయో. 17:6; 19:15; మత్తయి 18:16 చూడు). అందువలననే NASB అనువాదకులు 31వ వచనానికి "alone" అనే పదం కలిపారు. క్రీస్తు ఒక్కడే తన్ను గూర్చి సాక్ష్యము చెప్పుకొనినట్టయితే, యూదులు న్యాయస్థానం దానిని అంగీకరించదు.

అందువలననే, అనగా 8వ అధ్యాయంలో ప్రస్తావించబడిన మరొక సాక్షిని ప్రభువు తనతో చేర్చుకున్నాడు: ఆయన తన తండ్రియే. క్రీస్తు యిలా అన్నాడు: "నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు వేరొకడు కలడు; ఆయన నన్ను గూర్చి ఇచ్చు సాక్ష్యము సత్యమని యెరుగుదును." (యోహాను 5:32). సందర్భం, దేవుని సూచిస్తుంది.[15] "మరియు నన్ను పంపిన తండ్రియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు" అని ప్రభువు నొక్కి చెప్పాడు (37ఎ వ.). పలువురు సాక్షులను తీసికొని రావచ్చు, కాని అలా వచ్చే ప్రతి ఒక్కరి సాక్ష్యం, పరిపూర్ణమైన సాక్షియగు దేవుని నుండి వచ్చేదే. ఆ యూదులు ఏ కాలమందైనను ఆయన స్వరము వినలేదు; ఆయన స్వరూపము చూడలేదు (37బి వ.), ఆయన తన దూతలద్వారా తేటగా మాట్లాడాడు.

**యోహాను సాక్ష్యం**

తనను గూర్చి క్రీస్తు చెప్పుకొనడంలో ఉన్న సత్యం కేవలం మానవ సాక్ష్యం మీదనే ఆధారపడ లేదు (34ఎ, 36ఎ వచనాలు), అయితే ఆయన పిలిచిన తొలి సాక్షి మనుష్యుడే: బాప్తిస్మమిచ్చు యోహాను. యోహాను పిలువబడ్డాడు. ఎందుకంటే, అతడు దేవుని ప్రత్యేకమైన వర్తమానికుడు (మలాకీ 3:1; లూకా 7:27). అంతేగాక, మెస్సీయాను గూర్చి అతడిచ్చిన సాక్ష్యం ఎన్నడూ నిరాకరింపబడలేదు.

"మీరు యోహాను నొద్దకు (కొందరిని) పంపితిరి; అతడు సత్యమునకు సాక్ష్యమిచ్చెను" అని క్రీస్తు వారితో అన్నాడు (యోహాను 5:33). యోహానును ప్రశ్నించడానికి యెరూషలేమునుండి వెళ్ళిన ప్రతినిధులను యిది సూచిస్తుంది. (యోహాను 1:19-28). "- నా వెనుక వచ్చుచున్నవాడు మీ మధ్య ఉన్నాడు; మీరాయననెరుగరు, ఆయన

చెప్పుల వారును విప్పుటకైనను నేను యోగ్యుడను కానని (యోహాను) వారితో చెప్పెను" (యోహాను 1:26, 27). మరునాడు యోహాను యేసు[16] తనవద్దకు రాగా చూచి – "ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల; ఈయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితిననెను" (యోహాను 1:29, 34).

యోహాను జీవితానికి ఒకే ఒక ఉద్దేశం: అది ప్రజలను యేసువైపుకు మళ్లించడం. "యూరప్‌లోని గొప్ప మతసంబంధమైన రూపచిత్రాల్లో గ్రునెవాల్డ్ 'బాప్తిస్మమిచ్చు యోహానును' " చిత్రించినది ఒకటి. ఈ చిత్ర పటంలోని గొప్పదనం "యోహాను తన చూపుడు వేలితో క్రీస్తును సూచించడమే ..."[17]

యోహాను సాక్ష్యాన్ని గూర్చి క్రీస్తు యిలా అన్నాడు: "అతడు[18] మండుచు ప్రకాశించుచున్న దీపమై యుండెను, మీరతని వెలుగులో ఉండి కొంత కాలము ఆనందించుటకు ఇష్ట పడితిరి" (యోహాను 5:35). ఈ వాక్యంలో ప్రాముఖ్యమైన ప్రతిపాదన, "కొంతకాలము" అనేది. R. C. Foster యిలా వ్రాశాడు: "కొంతకాలము వారు యోహాను వెలుగులో ఆనందించారు – ఆ వెలుగు వారి పాపముల వైపుకు మళ్ళేవరకు!"[19] ఆ తరువాత, అతనితో సంబంధము కావాలని వారు కోరుకోలేదు.

వారు యోహాను సాక్ష్యమును అంగీకరించినట్లయితే వారు యేసును అంగీకరించి ఉండేవారే. అప్పుడు వారు రక్షింపబడియుండేవారే (34బి వ.).

### అద్భుతముల సాక్ష్యం

తరువాత క్రీస్తు తన అద్భుతములకు సంబంధించిన సాక్ష్యాన్ని గూర్చి మాట్లాడాడు: "అయితే యోహాను సాక్ష్యముకంటె ఎక్కువైన సాక్ష్యము కలదు; అదేమనిన, నేను నెరవేర్చుటకై తండ్రి యే క్రియలను నా కిచ్చియున్నాడో, నేను చేయుచున్న ఆ క్రియలే తండ్రి నన్ను పంపియున్నాడని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి" (36 వ.). "క్రియలు" అనేవి క్రీస్తు జీవితమంతటిలో జరిగించిన వాటన్నిటిని గూర్చి మాట్లాడుటకు ఉపయోగమై ఉండవచ్చు; ఆయన జరిగించినవన్నియు నిశ్చయముగా ఆయన దేవుని కుమారుడని రుజువు చేస్తాయి. కాని, దేవుని శక్తివలన ఆయన చేసిన అద్భుతాలను గూర్చి క్రీస్తు ఈ సంగతి మాట్లాడినట్టున్నాడు.[20]

గతంలో ఆయన యెరూషలేమునకు వచ్చినప్పుడు ఆయన అనేక అద్భుతాలను చేశాడు (యోహాను 2:23). ఆ అద్భుత కార్యములను గూర్చియే, "నీవు దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము; దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడు" అని నీకొదేము అన్నాడు (యోహాను 3:2). ప్రస్తుతం యెరూషలేమునకు వచ్చినప్పుడు ఆయన కనీసం ఒక అద్భుతమైనా చేశాడు. ఆయన ఈ మాటలు పలకుతూ ఉండగా, కోనేటివద్ద ఆయన స్వస్థపరచిన మనుష్యుడు ఆయనతో కూడ నిలిచియుండవచ్చు.

ఆయన అద్భుతం చేశాడన్న సంగతిని క్రీస్తును విమర్శించిన వారు కాదనలేరు,[21] అయినా ఆయనను వారు మెస్సీయగా అంగీకరించుటకు నిరాకరిస్తున్నారు.

**లేఖనముల సాక్ష్యము**

దేవుని వద్దనుండి వచ్చిన వర్తమానికునీ, దేవుని వద్దనుండి కలిగిన సూచక క్రియలనూ యిప్పటి వరకు సాక్షులుగా యేసు పిలిచాడు. ఇప్పుడు ఆయన దేవుని వాక్యపు సాక్ష్యాన్ని పిలుస్తున్నాడు: "లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు,[22] అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి" (39వ.). పాత నిబంధనలోని వందలకొలది లేఖనాలు (మెస్సీయా) క్రీస్తు వైపు సూచిస్తున్నాయి (కీర్తనలు 2; 22; యెషయా 53). "– మోషే ధర్మశాస్త్రములోను, ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు ..." అని తరువాత మాట్లాడతాడు (లూకా 24:44).

యూదా మతనాయకులు తమకు తోచినట్టుగా లేఖనములయందు భక్తి గలిగియున్నారు. రబ్బీయుల రచనలు యిలా అన్నాయి: "ధర్మశాస్త్ర వాక్యములను తన కొరకు సంపాదించుకొన్నవాడు రాబోవు లోకములో తన కొరకు జీవాన్ని గడించుకున్న వాడై యుంటాడు."[23] ఈ హేతువును బట్టి, వారు లేఖనాలను శ్రద్ధగా చదువుతారు. వారు పదాలను లెక్కించేవారు, అక్షరాలను, "సున్నాలను" "పొల్లులను"[24] సైతం లెక్కించేవారు (మత్తయి 5:18). ఇదంతా వారు తమ తత్వశాస్త్ర మైక్రోస్కోపు కింద పెట్టి చూచేవారు. అయినప్పటికి, లేఖనముల ఉద్దేశాన్ని వారు గ్రహింపలేక పోయారు. వాస్తవానికి లేఖనముల ఉద్దేశం ప్రజలను క్రీస్తువద్దకు నడిపించడమే (గలతీ. 3:24).

చిహ్నపు స్తంభాన్ని జాగ్రత్తగా పరిశీలించి, –దాన్ని కొలతవేసి, దాని బొమ్మను గీచి–దాని వర్ణనలు లిఖిత పూర్వకంగా చేసికూడా అది సూచించిన గమ్యానికి చేరుకొనని మనుష్యులను పోలివారున్నారు. "దేవుని వాక్యాన్ని ఎరగునట్టు వెదకారు, గాని వాక్యపు దేవుని వారు ఎరుగలేక పోయారు!" అని Warren Wiersbe యూదులను గూర్చి రాశాడు.[25] దేవుని వాక్యం వారి బుర్రల్లో ఉందిగాని వారి హృదయాల్లో లేదని యేసు చూచాడు. "మీలో ఆయన వాక్యము నిలిచియుండలేదు" అని ప్రభువు వారికి తెలియజేశాడు (38వ.).

యేసు, మోషే రచనలను సూచించుతూ, లేఖనములు తనను గూర్చి సాక్ష్యమిస్తున్నాయని ముఖ్యమైన ఒక ప్రతిపాదనను చేశాడు:

> నేను తండ్రి యొద్ద మీమీద నేరము మోపుదునని తలంచకుడి; మీరాశ్రయించుచున్న మోషే మీమీద నేరము మోపును. అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములను[26] నమ్మనియెడల నా మాటలు ఏలాగు నమ్ముదురనెను (యోహాను 5:44బి–47).

రాబోతున్న "సంతానము"ను గూర్చి మోషే వ్రాశాడు (ఆది. 3:15; 22:18; గలతీ. 3:16 చూడు). వాగ్దానము చేయబడిన వాడు యూదా గోత్రమునుండి వచ్చునని అతడు ప్రవచించాడు (ఆది. 49:10). తన వంటి ఒక ప్రవక్త వారి మధ్యనుండి లేచునని అతడు ప్రవచించాడు (ద్వితీయో. 18:15–18). అతని రచనలన్నీ మెస్సీయను గూర్చిన మాదిరిలతో చిహ్నాలతోముంచి తేల్చబడ్డాయి.[27] గనుక, మోషే తనకు సాక్షిగా

నిలిచియుండడం మాత్రమేగాక, చివరిలో, ఆయనను నిరాకరించినవారికి వ్యతిరేకముగా అతడు నిలుచునని నిశ్చయముగా ప్రభువు సూచించాడు. అందువలన, "మీ రాశ్ర యించుచున్న మోషే మీ మీద నేరము మోపును" అని ఆయన ప్రకటించాడు (యోహాను 5:45బి).

ఇంత గొప్ప సాక్ష్యం వారితోకూడ ఉండగా, యేసును యూదా మతనాయకులు ఎందుకు నిరాకరించినట్టు? సమస్య చిత్తానిది, హృదయానిదై ఉన్నట్టు ప్రభువు తెలిపాడు. మనిషి హృదయంలో ఏమి ఉందో దానిని ఎరిగిన ప్రభువు (యోహాను 2:25), యిలా ఫిర్యాదు చేస్తున్నాడు: "మీరు నా యొద్దకు రానొల్లరు." "దేవుని ప్రేమ మీలో లేదు..." (5:40, 42).

వారి ప్రధాన సమస్య ఏమంటే– "అద్వితీయ దేవునివలన వచ్చు మెప్పుకోరక ఒకనివలన ఒకడు మెప్పుపొందడం" (44 వ.). ఇంతకు ప్రభువు అంటుందేమంటే – తన్ను గూర్చి ఒకడు మెస్సీయా అని చెప్పుకుంటే, వాడు మిమ్మును ఉబ్బించినంతకాలం అతనికి పరలోకసంబంధమైన యోగ్యతా పత్రాలు లేకపోయినా, మీరు వానిని అంగీకరిస్తారు (43బి వ.). ఏ విధంచేతనైనా మీ సభా తీర్మానాలే పురోగమించాలి, దేవుడు మెచ్చుకున్నాడా లేదా అనేది మీకు అక్కర లేదు. దీనికి భిన్నంగా, పరలోకపు అంగీకారం పొందిన క్రీస్తు వారి యొద్దకు వస్తే, వారాయనను అంగీకరింప నిరాకరించారు (43ఎ వ.). ఎందుకంటే, వారు పాత్రులం అని వారు ఎంచుకున్న మహిమను ప్రభువు వారికి యివ్వ నిరాకరించాడు.[28]

యెరూషలేములో ఉన్న యూదా మతాధికారుల స్థితిని మనం యీలా సంగ్రహంగా చెప్పవచ్చు: సత్యం పట్ల వారు చెవిటివారు, మూగవారు, గుడ్డివారు అయ్యేంతవరకు – వాస్తవానికి అవసరం లేని దాని, సత్యం కాని దానిని వారు ఎంతో ఎక్కువగా తెలిసి కొన్నారు[29] (మత్తయి 13:15).

దేవుని వాక్యాన్ని కోరే విద్యార్థివైయుండి, అందులో శ్రద్ధగల విద్యార్థియైయుండి కూడ, సత్యాన్ని గూర్చి రక్షణార్థమైన జ్ఞానానికి రాకపోవడం సాధ్యమేయని గుర్తించడం విషాదకరం కదూ? సరియైన దృక్పథంతో లేఖనాలను సమీపించేలా దేవుడు మనకు ఎల్లప్పుడు సహాయపడును గాక ("సత్యాన్ని ప్రేమతో" అవలంభించడం అవసరం; 2 థెస్స. 2:10), ("దేవుని తెలిసికోవాలనే" సరియైన దృష్టికావాలి; హెబ్రీ 8:11).

## ముగింపు[30]

సబ్బాతు దినాచారం మారుతున్నట్టు క్రీస్తు మీద యూదా మతనాయకులు నేరం మోపినప్పుడు, ఆయనను వారు భయపెట్టాలనుకున్నారేమో కాని, ఆయన దానికి లొంగలేదు. దానికి బదులు, వారి సవాలును ఎదుర్కొంటూ, తన్ను గూర్చి యింకా తీవ్రమైన క్లెయిమ్స్ చేశాడు. ఆయన వాదాన్ని వారు కాదనలేక పోయినందున – వారాయనను దేవుని కుమారునిగా అంగీకరింపవలసియుంది – కాని, విషాధకరంగా, అలా చేయడానికి వారు యిష్టపడలేదు.

అయితే మన సంగతి ఏమి? మొదటి శతాబ్దపు యూదులు హృదయ కాఠిన్యాన్ని బయట పెట్టడానికి మాత్రమే యోహాను 5ను రాయలేదు. ఇరవై ఒకటవ శతాబ్దంలో.[31] ఉన్న మన హృదయాలోచనలను కూడా బయలుపరచడానికి వాటిని రాసారు. క్లెయిమ్స్‌ను గూర్చి C. S. లూయిస్ యిలా వ్రాశాడు:

> దేవుడైన వాని నోటగాకుండ యింకా ఏ స్పీకర్ నోటనుండైనా ఆలాటి మాటలు వస్తే, చరిత్రలో తనకు సాటిలేని అవివేకి మరియు మోసగాని మాటలుగా నేను వాటిని లక్ష్యపెడతాను.
>
> ... నీ ఎన్నికను నీవే చేసికోవాలి. అతడు దేవుని కుమారుడైన అయ్యుండాలి లేదా ఒక పిచ్చివాడో అంతకంటే హీనుడో అయ్యుండాలి. నీవు అతని అవివేకిగా మూసివేయవచ్చు, అతనిపై ఉమ్మివేసి తానొక దయ్యమంటూ చంపివేయవచ్చు; లేదా నీవు ఆయన పాదములమీద పడి "నా దేవా నా ప్రభువా" అని నీవు ఆయనను పిలువవచ్చు.[32]

యోహానులో యేసు పరిశీలనకు నిలబడ్డాడు – ఆయన యింకను మానవ హృదయాలలో పరిశోధనకై నిలిచి ఉన్నాడు. నేడు నీవు తీర్పరివి. నీ తీర్పేమి? యేసు సత్యమే చెప్పాడా? తానేమని చెప్పుకున్నాడో, నిజంగా ఆయన అదే అయ్యున్నాడా? నీ జవాబు "అవును" అయ్యుంటే – ఈ తీర్మానం నీ జీవితంలో ఏ వ్యత్యాసాన్ని కలుగజేసింది? ఈ పాఠం నీకు ప్రాక్టికల్‌గా ఉండాలనుకుంటే – నీ జీవితంలో అది ఏ వ్యత్యాసాన్ని చేయాలో అడుగు. సాధ్యమైనంత నిర్దిష్టంగా ఉండు. క్రీస్తు చేసిన తీవ్రమైన క్లెయిమ్స్ (తన్నుగూర్చి చెప్పుకున్నవి) తీవ్రమైన సమర్పణకు పిలుపునిస్తున్నాయి.[33]

---

సూచనలు

[1]స్వస్థత కథను పెంచవచ్చు – సబ్బాతు, మనుష్యుల పారంపర్యాలు అనేదానిమీద నీవు యింకా ఎక్కువ వివరాలు యివ్వవచ్చు. ఈ సంచికలోని "తుఫాను సమకూడుతుంది" అనే పాఠాన్ని చూడు. "నీవు నిజంగా స్వస్థత పొందగోరుతున్నావా" అనే పాఠాన్ని "యజమానుని కలిసికో"లో చూడు. [2]ఈ దోషారోపణ యోహాను 5:16, 18ల్లో చూచితమైయుంది. [3]ఆదికాండం 2:2 చదువు. [4]హెబ్రీ. 1:3 చదువు. దేవత్వంలోని భాగంగా కుమారుడు విశ్వాన్ని నిర్వహిస్తున్నాడు. [5]మత్తయి 5:45 చదువు. [6]ఆది. 18:25: ద్వితీయో. 32:39 చదువు. [7]అత్మ సంబంధమైన జీవితానికి కావలసిదంతా విశ్వాసమేనని చెప్పడానికి ఈ వచనం తప్పుగా వినియోగించ బడుతుంది."విశ్వసించు" – అనే పదం విధేయతతో కూడిన విశ్వాసం కలిగియుండు అని బోధిస్తుంది (మత్తయి 7:21; మార్కు 16:16). [8]ఆత్మసంబంధమైన జీవం ఒకడు పొందియుంటే అతడు ఎన్నడు నశించడని చెప్పడానికి ఈ వచనం తప్పుగా ఉపయోగింపబతుంది. అవిశ్వాసానికి దిగజారడం వలన దేవుని బిడ్డ నిత్యత్వం పోగొట్టుకునే అవకాశముందని బైబిలు తేటగా బోధిస్తుంది (1 కొరింథీ. 10:12; యాకోబు 5:19, 20; 2 పేతురు 2:20–22). [9]ప్రభువు న్యాయపీఠం ఎదుట క్రైస్తవులు నిలబడరు అని తప్పుగా బోధించడానికి కొన్ని సార్లు ఈ లేఖన భాగం ఉపయోగింపబడుతుంది. దేవుని న్యాయపీఠం ఎదుట మనం అందరం నిలబడతాం (రోమా 14:10); మంచివారైనా, చెడ్డవారైనా (రోమా 2:5–8; 14:10; 2 కొరింథీ. 5:10). "ప్రకటన, 10," ట్రూత్ ఫర్ టుడే ఆంగ్ల సంచికను చూడు. [10]దైవ లేఖనాలకు సంబంధించి ఆ సమయం వరకు యేసు యింకా ఎవరిని మృతులలోనుండి బ్రదికించలేదు.

[11]మన క్రియలను బట్టి మనం రక్షణను సంపాదించుకోలేం. అయితే విశ్వాసంతో కూడిన విధేయతకు ఆయన

ప్రతిఫలమిస్తాడని అది నిరూపిస్తుంది (హెబ్రీ. 5:8, 9; యాకోబు 2:14–26). [12]దేవుడు లోకానికి తీర్పుతీర్చుతాడు, అయితే ఆయన తన కుమారుని ద్వారా తీర్పు తీర్చుతాడు (అపో. 17:31; రోమా 2:16). దీనిని గూర్చిన చర్చకు "ప్రకటన, 10," ఆంగ్ల సంచికను చూడు. [13]కొన్ని ప్రాంతాల్లో "రుజువు చేయాలి లేకపోతే నోరు మూసుకోవాలి" అంటారు. [14]యోహానులో "సాక్ష్యము" అనే కీలక పదమైయుంది. "సాక్ష్యము"నకు గ్రీకు పదం marturia. అది ఆయా రూపాల్లో గ్రంథమందు 50 సార్లు కన్పిస్తుంది. [15]మామూలుగా చదివితే, యోహాను 5:32, 33లోని సాక్ష్యము బాప్తిస్మమిచ్చు యోహాను అన్నట్టు కన్పిస్తుంది (33 వ.). అయితే ఆయన మాట్లాడుతున్న సాక్ష్యము మనుష్యుని నుండి కలిగినది కాదని ఆయన తెలియజేస్తున్నాడు (34 వ.). యోహాను కంటె ఎక్కువైన సాక్ష్యమని (36 వ.)లో ఆయన అంటున్నాడు. [16]"ఇదిగో" అనేది సూచించడాన్ని గుప్తం చేస్తుంది. [17]Bruce Milne, *The Message of John* (Downers Grove, Ill.: Inter Varsity Press, 1993), 98. [18]యోహాను అప్పటికి చెరలో వేయబడినందున ప్రభువు భూతకాలం ఉపయోగించాడు (మత్తయి 4:12). [19]R. C. Foster, *Studies in the Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1971), 451. [20]"క్రియలు" అనేవి అద్భుతాలను సూచించడానికి యోహాను రచనలో ఉపయోగింపబడిన సామాన్య పదం. (7:3; 10:25, 32, 37, 38; 14:10, 11; 15:24).

[21]దయ్యపు శక్తివలన ఆయన అద్భుతాలు చేస్తున్నట్టు వారు నేరం మోపారు (మత్తయి 12:24) కాని ఆయన అద్భుతాలు చేయలేదని మాత్రం అనలేదు. [22]"పరిశీలన" అనేది గ్రీకులో వాస్తవాన్ని సూచించేదైనా అయ్యుండాలి లేక ఆజ్ఞను చూపేదైనా అయ్యుండాలి. సందర్భంలో సూచించేది బాగా పనిచేసేలా ఉంది. ఎందుకంటె, వారు లేఖనాలను వెదకినప్పుడు, వారాయనను కనుగొనడంలో తప్పిపోయారు. [23]Aboth 2:8 quoted in Frank Pack, *The Gospel According to John,* Part 1 (Austin, Tex.: Sweet Publishing Co., 1975), 95. [24]"సున్న", "పొల్లు" అనేవి హెబ్రీ భాషలోని చిన్న ఒత్తులను చూచిస్తాయి. [25]Warren, W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol.1 (Wheaton, Ill: Victor Books, 1989), 308. [26]పాత నిబంధనలోని తొలి పుస్తకాలను మోషే వ్రాయలేదని కొందరంటారు, కాని ప్రభువు మోషే రాసినట్టు చెప్పుతున్నాడు. [27]సిలువలో పరిపూర్ణమైన బలికొరకు ధర్మశాస్త్రపు బలులు ఎదురు చూచాయి. (హెబ్రీ. 10:4,12). [28]వారు ఆయనను నిరాకరించడానికి కారణం యిదేయని ప్రభువు గుప్తం చేశాడు. [29]R. C. Foster, *Studies in the Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1971), 454. [30]"చేతగాని తీర్మానాలని" కావాలనుకుంటే, యిది నాల్గవ పాయింటుగా చేయవచ్చు. ఒకడు యేసు చెప్పుకొన్నవాటిని అంగీకరించినయెడల కొన్ని తప్పించుకోలేని నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది, సమర్పించుకొనువరకు కూడా.

[31]విశ్వాసం పుట్టించడానికి యోహాను సువార్త రచన వ్రాయబడింది (యోహాను 20:30, 31). అలా చేయడంలో విశ్వసింపను యిష్టపడేవారినీ, యిష్టపడనివారినీ అది సూచిస్తుంది. [32]C. S. Lewis, *Mere Christianity* (New York: Macmillan Co., 1952), 55-56. [33]నీవు ఈ ప్రసంగం చేసేటప్పుడు క్రైస్తవులు కావడానికి ప్రజలను నీవు ప్రోత్సహించవచ్చు. మార్కు 16:15, 16; అపో. 2:38 యిందులో చేర్చవచ్చు. [34] Wiersbe, 304-9.